విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం 5
శ్రీ సత్యసాయి
గురువారం 28 - 11 - 2024

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్..

- రూ.7, లక్షల 68 వేల ప్రాపర్టీ స్వాధీనం..
- రూ. లక్ష నగదు స్వాధీనం.
- 84 గ్రాముల బంగారు ఆభరణాలు,2 కేజీల.173 గ్రాముల వెండి (రూ.7, లక్షల, 68 వేలు విలువ)
- ఒక బజాజ్ ప్లాటినా మోటార్ సైకిల్ స్వాధీనం..




శ్రీ సత్య సాయి జిల్లా, నవంబర్ 27 (అనంత ప్రభ)
ప్రాపర్టీ రికవరీ.. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పుట్టపర్తి డిఎస్పి విజయకుమార్ ,ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి ,సిఐ సురేష్ ,ఎస్ ఐ లింగన్న, సిబ్బందిని అభినందించి రివార్డులు అందజేసిన జిల్లా ఎస్పీ
మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు గారి ,డీఎస్పీ విజయ్ కుమార్ గారితో కలిసి కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ
జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ జిల్లాలో జరిగిన చోరీలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ పెండింగులో ఉన్న ప్రాపర్టీ కేసులను త్వరతగతిన పరిష్కారం చేసి పలు కేసులలో పోయిన సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ ఆదేశించారు. దీంతో పుట్టపర్తి డిఎస్పి విజయకుమార్ వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు ఒక టీం వర్క్ గా పనిచేసి ఈ చోరీ కేసును చేదించారు.

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు పుట్టపర్తి డిఎస్పి బి . విజయ్ కుమార్ గారు, పుట్టపర్తి రూరల్ సర్కిల్-ఇన్స్పెక్టర్ బి ఎన్ సురేష్ గారు, పుట్టపర్తి రూరల్ ఎస్ ఐ కెఎం లింగన్న గారు మరియు వారి సిబ్బందితో పాటు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి సి.సి.ఎస్ పోలీసు స్టేషన్ సి.ఐ ,శివ అంజినేయులు, ఎస్ ఐ రామచంద్ర వారి సిబ్బంది ఆధ్వర్యములో అనంతపురం టౌన్ కు చెందిన ముగ్గురు దొంగల ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి 6,68,000/= విలువ చేసే 84 గ్రాముల బంగారు ఆభరణాలు, 2 కేజిల, 173 గ్రాముల వెండి ఆభరణాలు, ఒక లక్ష రూపాయల నగదు, ఒక బజాజ్ ప్లాటీనా మోటార్ సైకల్ మరియు దొంగతనానికి ఉపయోగించిన రెండు స్క్రూ డ్రైవరు లు మరియు ఒక రించ్ స్పానర్ లు స్వాధీనం చేసుకున్నారు.
అరెస్టు అయిన ముగ్గురు దొంగలు చెడు వ్యసనాలకు బానిస అయ్యి సులభంగా డబ్బు సంపాదించాలి అనే ఉద్దేశముతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని అనంతపురం, శ్రీ సత్య సాయి, అన్నమయ్య , కడప జిల్లాలలో పలు దొంగతనాలు చేసి జైలుకు పోయి, అక్కడి నుండి విడుదల అయ్యి ఒక ముఠాగా ఏర్పడి తాళం వేసిన ఇళ్ళను టార్గెట్ చేసుకొని పుట్టపర్తి రూరల్, సోమందేపల్లి , గోరంట్ల మరియు కదిరి పోలీసు స్టేషన్ల పరిధిలో బంగారు, వెండి ఆభరణాలు మరియు డబ్బులు దొంగతనాలు చేసినారు.

వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు..

1) షికారి కోటయ్య పైన అనంతపురం రూరల్, అనంతపురం వన్ టౌన్, అనంతపురం టూ టౌన్, తాడిపత్రి, కడప జిల్లా, ప్రొద్దుటూరు వన్ టౌన్, ప్రొద్దుటూరు టూ టౌన్, మరియు ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్ లలో మొత్తం 19 కు పైగా దొంగతనం కేసులు ఉన్నవి,
2) షికారి షాలి అలియాస్ శ్యామ్ పైన అనంతపురం జిల్లా తాడిపత్రి, కడప జిల్లా, ప్రొద్దుటూరు వన్ టౌన్, ప్రొద్దుటూరు టూ టౌన్, మరియు ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్ లలో మొత్తం 22 కేసులకు పైగా దొంగతనం కేసులు
3) షికారి శీనా అలియాస్ అర్జున్ అలియాస్ నీరు షికారి అర్జున్ పైన అనంతపురం వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, ఫోర్త్ టౌన్, కసాపురం, అనంతపురం రూరల్ మరియు కడప జిల్లా రాయచోటి నందు సుమారు 45 కు పైగా దొంగతనం కేసులు

## గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై 3632 ఎం.వి కేసుల నమోదు



- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్
- రోడ్డు భద్రతా నియమాలు పాటించని ఉల్లంఘనదారులపై పక్కాగా చర్యలుంటాయి
- రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

అనంతపురం , నవంబర్ 27 (అనంత ప్రభ)
గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై జిల్లాలో 3632 ఎం.వి కేసుల నమోదు చేశారు. రూ.7,99,750/- ఫైన్స్ వేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధిల్లో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు. అంతేకాకుండా... ఓపెన్ డ్రింకింగ్ కేసులు 78, డ్రంకన్ డ్రైవ్ కేసులు 19 ... ఏటిఎంల భద్రతలో భాగంగా 160 ఏటిఎం సెంటర్స్ ను తనిఖీ చేశారు. గుత్తి, శెట్టూరు, కనేకల్లు పోలీసులు వేర్వేరుగా మట్కా, పేకాటలకు సంబంధించి 15 మందిని అరెస్టు చేసి సుమారు రూ. 20 వేలు సీజ్ చేశారు.

రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించండి

రోడ్డు భద్రతా నిబంధలలో భాగంగా... వాహన చోదకుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ... ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలి. ఓవర్లోడ్ తో వెళ్లరాదు. మద్యం సేవించి వాహనం నడుపరాదు. ఒన్ వేలలో వెళ్లరాదు. నో పార్కింగ్ ప్రదేశములలో పార్కింగ్ చేయరాదు. వాహనాలలో అధిక శబ్దంతో కూడిన టేపు రికార్డ్ , తదితరాలు ఉపయోగించరాదు. అధిక వేగంతో వెళ్లరాదు. నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయరాదు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరుకు మించి ప్రయాణించరాదు. ముఖ్యంగా... ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లరాదు. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదు. మలుపులు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వవలెను.
జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు

# బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ హాస్టల్లో కనీస వసతులు కల్పించాలి

- వణుకుతున్న సంక్షేమం విద్యార్థులు
- చలికి త్రీవ ఇబ్బంది పడుతున్న హాస్టల్ విద్యార్థులు
- వెంటనే ప్రభుత్వం దుప్పట్లు కార్పేట్లు,దోమతెరలు ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలి



ఉరవకొండ, నవంబర్ 27 (అనంత ప్రభ)
అనంతపూర్ జిల్లాలో కళాశాలల,పాఠశాల, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు చలి గజగజ వణుకు పోతున్నారు. కనీస భవనాలు కూడా శీతల వ్యవస్థలో ఉన్నాయి. కనీసం సౌకర్యాలు కూడా కరువయ్యాయి. వీరికి ప్రభుత్వం దుప్పట్లో, కార్పేట్లు, దోమతెరలు వెంటనే పంపిణీ చేయాలి. గత రెండు రోజుల నుండి చలి తీవ్రత విపరీతంగా జరిగిపోయింది. గతరెండు రోజుల నుంచి అర్ధరాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీ లోపునే నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో హాస్టల్ విద్యార్థులకు చలి అల్లాడుతున్నారు.విద్యార్థి నేలపై పడుకోవాల్సిన రావడంతో చలికి తట్టుకోలేక అనారోగ్యాలతో గురవుతున్నారు,కావున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు కనీసం హాస్టల్లో%ఎ% వసతి గృహాల్లో తలుపులు కిటికీలు సరిగ్గా లేక చలికి విపరీతంగా గాలి రావడం వల్ల విద్యార్థులు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు కొంతమంది విద్యార్థులకు చలికి తట్టుకోలేక ఇంటి నుంచి విద్యార్థులు దుప్పట్లు కొనుగోలు చేసుకుని తెచ్చుకుంటున్నారు.కనీసం మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దుప్పట్లు,కార్పేట్లు, దోమతెరలు వెంటనే ప్రభుత్వం పంపిణీ చేయాలి

# యాడికి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి





యాడికి, నవంబర్ 27 (అనంత ప్రభ)
తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం యాడికి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా నల్లరాల్ల తిమ్మాపురం గ్రామంలో పర్యటించి తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. స్థానికులతో గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాడికి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఉన్న నీటి సంపులను పరిశీలించి అధికారులతో, వాటర్ మ్యాన్ లతో తాగునీటి సరఫరా అయ్యే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వచ్చే వేసవిలో తాగునీటి సమస్య రాకుండా పైప్ లైన్లను జనవరిలోపు సరిచేసి ఉంచాలన్నారు. భైరవ కొండపై ఉన్న ట్యాంకులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.హాస్పిటల్ కాలనీ, చెన్నకేశవ స్వామి కాలనీ, చౌడేశ్వరి కాలనీలలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉండడంతో ఆయా కాలనీలలో తిరుగుతూ డ్రైనేజీ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. యాడికి మండల కేంద్రంలో డ్రైనేజీ సమస్య, నీటి సమస్య లేకుండా మూడు నెలలలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడంతో వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారం రోజుల్లో ఆసుపత్రి అంతా శుభ్రంగా ఉంచాలని, విధులకు సక్రమంగా హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి, ఎంపీడీవో వీర్రాజు, ఆర్ డబ్ల్యు ఎస్ డీఈ రాంగోపాల్ రెడ్డి, జేఈ దేవ, సచివాలయ సిబ్బంది, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, జిల్లా తెలుగు యువత కార్యదర్శి పరిమి చరణ్, బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, టౌన్ అధ్యక్షులు ఆదినారాయణ, మేస్త్రి చంద్ర, రాజశేఖర్ నాయుడు, రామచంద్రారెడ్డి, సుభాన్, రహంతుల్లా, నారాయణస్వామి, రవికుమార్ రెడ్డి, చలమారెడ్డి, త్రినాథ్ రెడ్డి, పెయింటర్ విజయ్, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, బొట్టు శేఖర్, మధురాజు తదితర యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శింగనమల మండల కేంద్రంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు




శింగనమల, నవంబర్ 27 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్.నందు తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహణ :- శింగనమల అసెంబ్లీ నియోజకవర్గంలో, శింగనమల మండలంలో, శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలన భాగంగా బెస్ట్ స్కూల్ గా ఎన్నిక కాబడినది అందులో భాగంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ త్వరగతిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఉన్నతాధికారాల నుంచి ఆదేశాలు రావడం జరిగినది, ఇందులో భాగంగా గత మూడు రోజుల నుంచి విద్యార్థులందరికీ రక్తహీనత కంటి పరీక్షతోపాటు
ఎత్తు, బరువు,తల మోచేతి, ఛాతి, చుట్టుకొలతలు హెల్త్ కార్డు నందు నమోదు చేయడమైనది, ఈ కార్యక్రమములో, వైద్య సిబ్బందికి పాఠశాల అందలి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకరించారు, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అయిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గంగాధర్, హెల్త్
సూపర్వైజర్ అశ్వర్థ నారాయణ, హెల్త్ ప్రొవైడర్స్ దివ్యభారతి, ఉషారాణి, ఆరోగ్య కార్యకర్తలు శైలజ,తిరుపాలమ్మ, నాగరాజు బాబా ఫక్రుద్దీన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## జూడో మానసిక దృఢత్వం పెంచుతోంది



ఉరవకొండ, నవంబర్ 27 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణం నందు రూరల్ జూడో లీగ్ అనంతపురం జోనల్ లెవెల్ జుడో ఛాంపియన్షిప్ పోటీలు జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు టోర్నమెంటు నిర్మించడం జరిగింది ఈ టోర్నమెంట్ కి 200 మంది విద్యార్థిని విద్యార్థులను పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ కిరణ్.ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి. కోలే గుండ్ల శేఖర్. అనంతపురం జూడో అసోసియేషన్ సెక్రటరీ విటల్.ఏవిఆర్ స్కూల్ విక్రమ్ . జూడో కోచ్ పురుషోత్తం మాట్లాడుతూ జూడో గేమ్ మానసిక దృఢత్వాన్ని పెంచుతుందని సెల్ఫ్ డిఫెన్స్ అమ్మాయిలకి ముఖ్యంగా ఉపయోగపడుతుందన్నారు.ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ టోర్నమెంట్లో పాల్గొన్నటువంటి పిడి అలీమా . పిడి పోతులయ్య. పిడి అన్నపూర్ణ జూడో కోచ్ రాజశేఖర్ . షాప్ కోచ్ రమేష్ . బాల్ కుల్లాయి తదితరులు పాల్గొనడం జరిగింది

## 30న నేమకల్లుకు చంద్రబాబు రాక



రాయదుర్గం, నవంబర్ 27 (అనంత ప్రభ)
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 30వ తేదీన నేమకల్లులో పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం పర్యటన రాయదుర్గం సమగ్రాభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలం నేమకల్లులో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతున్నట్లు చెప్పారు. 2014-19 మధ్య కాలంలో సీఎం సొంత నియోజకవర్గం కుప్పం కంటే ఎక్కువ నిధులు రాయదుర్గానికి కేటాయించారన్నారు. అప్పట్లో మంజూరైన నిధుల్లో కొన్ని అభివృద్ధి పనులు పూర్తి కాగా, మరికొన్ని అర్ధాంతరంగా ఆగిపోయాయన్నారు. ఈ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి వరాలజల్లు కురిపించే అవకాశం ఉందని చెప్పారు. రాయదుర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరందించటమే తమ లక్ష్యమని వివరించారు.

## మడకశిర పట్టణంలోని పలు హొటల్స్, టీ స్టాల్స్ లను తనిఖీ చేసిన ఫుడ్ తనిఖీ అధికారులు



మడకశిర, నవంబర్ 27 (అనంత ప్రభ)
పట్టణంలోని పావగడ రోడ్డు నందు గల పద్మశ్రీ హొటల్లో కిచెన్ రూమ్ అపరిశుభ్రతగా ఉందని,సేఫ్టీ ఏ మాత్రం లేదని హొటల్ యజమానులతో మాట్లాడి హెచ్చరించారు. ప్రిన్స్ చాయ్ దుకాణానికి లైసెన్స్ లేదని నోటీసులు అందించారు. 14 రోజులలోపు పద్మశ్రీ హొటల్లోని కిచెన్ రూమ్ ను మార్పు చేయాలని, వంటలకు వాడే వంటనూనెలను ఒకసారి మాత్రమే వాడాలని వాటిని మరలా మరలా వాడకూడదని, ఫుడ్ కలర్స్ వాడకూడదని,వంటవాళ్లు తగిన జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని పద్మశ్రీ హొటల్ యజమానికి అధికారులు పలు సూచనలు ఇచ్చారు. 14 రోజుల తర్వాత ఎలాంటి మార్పులు చేయకపోతే జరిమానా లేదా 6 నెలలు జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉంటాయని తెలిపిన అధికారిణి తస్లీమా భాను.

## కబ్జాదారులపై చర్యలు కోరుతూ సిపిఎం వినతి



ఉరవకొండ, నవంబర్ 27 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణం లో ప్రభుత్వ స్థల కజ్జా దారులపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు సీపీఎం నాయకులు వినతి పత్రం ఇచ్చారు.ప్రభుత్వ స్థలాలు లక్షలాది రూపాయలు దుర్వినియోగం అవుతున్న రెవెన్యూ వారు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు.

ఓ రెస్టారెంట్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కాజేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు ఆ స్థలం లక్షలాది రూపాయలు విలువ చేస్తుందన్నారు.

తక్షణం కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్ మధుసూదన్నాయుడు ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి కౌలు రైతు సంఘం నాయకులు ముష్టూరు వెంకటేశులు మారుతి ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర బాల స్వస్త్య కార్యక్రమ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కోఆర్డినేటర్




కూడేరు, నవంబర్ 27 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం రోజున రాష్ట్ర బాల స్వస్త్య కార్యక్రమను జిల్లా కోఆర్డినేటర్ నారాయణస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థి, విద్యార్థినీల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నియోజకవర్గం లోని కూడేరు, గంగవరం, ఉరవకొండ, పాల్తూరు, పాఠశాలలోనే విద్యార్థి, విద్యార్థినీల యొక్క ఆరోగ్య పరిస్థితిలపై విద్యార్థి, విద్యార్థినిలను, అలాగే డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. హై స్కూల్ ఉత్తమ స్కూల్ గా ఇందులో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. విద్యార్థి, విద్యార్థినీలకు ఏవైనా ఆరోగ్య సమస్యల ఉన్న చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు. అలాగే పలు రికార్డులను పనికి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, ఎం ఎల్ హెచ్ పీలు ,ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ గారు చేతుల మీదుగా 26మందికి ప్రశంసా పత్రాలు అందజేత




పుట్టపర్తి, నవంబర్ 27 (అనంత ప్రభ)
విధులలో ఉత్తమ సేవలు అందించిన జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీమతి రత్న ఐపీఎస్ గారు అభినందిస్తూ ఈరోజు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజలు పోగొట్టుకున్న సొత్తును రికవరీ చేసి దొంగలను అరెస్టు చేయడంతో పాటు జవాబుదారీగా సదరు సొమ్మును బాధిత ప్రజలకు అందజేయడం... కీలకమైన కేసులలో కఠిన జైలు శిక్షలు పడేలా కృషి చేయడం...ఛీటింగు కేసులలో నిందితులను అరెస్టు చేయడం... ప్రాపర్ గా వివిధ అంశాలపై సమాచారం సేకరించడం... సమస్యాత్మక మరియు ఫ్యాక్షన్ గ్రామాలలో తరుచూ పర్యటించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం... ఇలా వివిధ రకాల విధులలో ఉత్తమ సేవలు అందించిన 26మంది పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.

## దీక్షిత వివాహానికి హాజరైన తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు






కూడేరు, నవంబరు 27 (అనంతప్రభ)
ఉరవకొండ మండలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తెదేపా పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, సోదరుడు ఆదెప్ప కూతురు దీక్షిత వివాహము బుధవారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ఉరవకొండ నియోజకవర్గం తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, ముఖ్య అతిథులుగా హాజరై పెన్నాహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ పెళ్లి వివాహ వేడుకల్లో తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు వెంటే మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్, గుండారపు శ్రీధర్ చౌదరి, చోళసముద్రం గ్రామ సర్పంచ్ వడ్డే రాజప్ప, మండల ప్రధాన కార్యదర్శి శివయ్య, కేశన్న నాయుడు, వడ్డే తిమ్మప్ప, అరవకూరు ప్రసాద్, కూడేరు మాజీ ఎంపిటీసీ భాస్కర్ గౌడ్, అంకే ఎర్రి స్వామి, డీలర్ల సంఘం మండల అధ్యక్షులు పూజారి రాజు, రోలర్ నాగరాజు,ఎస్ఎస్ఎల్ మండల నాయకులు పి.ఎన్ పురం లక్ష్మన్న మండలంలోని వివిధ తెదేపా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆయన వెంటే ఉన్నారు. దీక్షిత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## శీ సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణానికి పూజలు



కూడేరు, నవంబర్ 27 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కూడేరులో దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధి చెందిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథం తయారు చేయడానికి పూజలు నిర్వహించారు. బుధవారం జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో నున్న రథం వద్ద ఆలయ అర్చకులు మహేష్, సి వి స్వామిలు పూజలు చేశారు. పురాతన కాలంలో తయారు చేసిన రథం శిథిలావస్థకు చేరుకోవడంతో పోయిన సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవాల సమయంలో రథం ఎక్కడ దెబ్బతింటుందో నన్ను

భయంతో తాళ్లతో కట్టి రథాన్ని లాగించారు. దీంతో నూతన రథం నిర్మించడానికి దాతల సహకారంతో 42 లక్షల వ్యయం తో నూతన రథాన్ని నిర్మించడానికి అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేశారు. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో దాతలు సహకారంతో వచ్చే బ్రహ్మోత్సవాల సమయానికి కొత్త రథంలో స్వామి వారు ఊరేగనున్నారు. అందుకు అనుగుణంగా రథం నిర్మాణం వేగవంతంగా పూర్తి కావాలని జోడి లింగాల సంగమేశ్వర స్వామిని వేడుకున్నారు. నూతన రథం నిర్మాణానికి రెంటాల హరినాథ్ , నిమ్మగల్లు బాబు, కుసాల నాగరాజు, కుమ్మరి వెంకట్రాముడు, రామదుర్గం కిష్టప్ప, కుమ్మరి ఓబులప్ప, అంకే సంగప్ప తదితరులు పూజలు నిర్వహించారు.

## ఎంఎస్ ఎం ఈ సర్వే పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, నవంబర్ 27 (అనంత ప్రభ)
ఎంఎస్ ఎం ఈ సర్వే పనులు వేగవంతం చేయాలని అలాగే జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను రుణ సహాయాన్ని అందించి అన్ని విధాలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డిస్టిక్ ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ డి ఐ ఈ పి సి) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, పరిశ్రమల అధికారి సంజీవ్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఇదివరకే పరిశ్రమల స్థాపనకు కేటాయించిన ప్లాట్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి

వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలి, ఎలాంటి పెండింగ్లో ఉండకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

అనంతరం పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు పరిశ్రమల శాఖ తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అలాగే జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు నిర్ణీత గడువులోగా మంజూరు చేసే దిశగా చర్యలు చేపట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. సింగల్ డెస్క్ పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న 10 పరిశ్రమల కు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సమావేశంలో తీర్మానించారు. సింగిల్ డెస్క్ పోర్టల్లో, ఓ ఆర్ డబ్ల్యు పరిశ్రమల స్థాపన కోసం సంబంధిత విభాగాల నుండి 3994ఆమోదాలు/అనుమతుల జారీ కోసం వ్యవస్థాపకులు దరఖాస్తు చేసుకున్నారు. 3994లో 3883 ప్రతిపాదనలు సమర్థులైన ఆంథూరిటీలచే ఆమోదించబడ్డాయి మరియు 51 తిరస్కరించబడ్డాయి. ఎస్ఎల్ఏ పరిధిలో 10 ప్రతిపాదనలు ప్రాసెస్లో ఉన్నాయి పేర్కొన్నారు

డిపార్ట్మెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఎపిపిసిబి -10 పెండింగ్లో ఉన్నాయి వాటిలో 4 ఆమోదించడం జరిగిందని, మూడు జోనల్ పరిధిలో ఉన్నాయని ఒకటి ఇన్స్పెక్షన్ చేయాలని, 15 రోజుల లోపల అన్ని పక్రియలు పూర్తి చేయడం జరుగుతుందని ఎన్విరాన్మెంట్ అధికారి జిల్లా కలెక్టర్ వివరించారు, ఒకటి డిప్యూటీ ఇన్స్పెక్టర కర్మ గారాల అధికారి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి 1 పెండింగ్లో ఉన్నాయని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు. పరిశ్రమలకు సంబంధించి రాయితీల్లో ఎలాంటి పెండింగ్లో పెట్టుకోకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలని తెలిపారు. 16 యూనిట్లు ఆమోదించడం జరిగిందని తెలిపారు, వడ్డీ రాయితీ, పెట్టుబడి రాయితీ, జీఎస్టీ రాయితీ, పవర్ రాయితీ కల్పించడం జరిగిందని కమిటీలో ఆమోదించడం జరిగిందని తెలిపారు. పిఎంఇజిపి కింద నిరుద్యోగులైన యువతను ప్రోత్సహించి పరిశ్రమలు స్థాపించడానికి 20 లక్షల నుంచి 50 లక్షలు రూపాయలు వరకు కేంద్ర ప్రభుత్వం రుణ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ పథకంపై నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం రమణ కుమార్, డిపిఓ సమత, కమిషనర్ ప్రహల్లాద, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజేష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ , కమిటీ సభ్యులు సుదర్శన్, చేనేటి అసనాపురం, డిక్కీ ప్రతినిధి వెంకటరమణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ నెల ఏడో తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించాలి



పుట్టపర్తి, నవంబర్ 27 (అనంత ప్రభ)
రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ నెల ఏడో తేదీన నిర్వహించబోవు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారుబుధవారం స్థానిక కలెక్టట్లోనే మినీ కాన్ఫరెన్స్ హాలు నందు డిసెంబర్ నెల ఏడో తేదీ జిల్లాస్థాయిలో నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 7వ తేదీ నుంచిరాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోవు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు విద్యార్థులకు నిర్వహించవలసిన ఆరోగ్య పరీక్షల గురించి జిల్లా వైద్య శాఖ అధికారిని గారికి త్వరితగతిన విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు జారీ చేయాలని సూచించారు రేపటినుండి ఏడవ తేదీ వరకు రోజువారి ప్రణాళిక రూపొందించి ప్రధానోపాధ్యాయులకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించుటకు తగు సూచనలు జారీ చేయాల్సిందిగా తెలియజేశారు. విద్యార్థులకు రేపటినుండి డ్రాయింగ్, క్విజ్, వక్రీకృత పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీఈఓ ను ఆదేశించారు. విద్యార్థులకు నిర్వహించవలసిన ఆరోగ్య పరీక్షల గురించి జిల్లా వైద్య శాఖ అధికారిని గారికి త్వరితగతిన విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు జారీ చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శివ రంగ ప్రసాద్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్ రామ్ , డిప్యూటీ డిఇఓ రంగస్వామి, సీఎంఓ అబ్దుల్ మాలిక్, డిపిఓ సమిత మున్సిపల్ కమిషనర్లు ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్ టి సి వరుణ్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కమ్మూరు నాగరాజు



కూడేరు, నవంబర్ 27 (అనంత ప్రభ)
అనంతపురము జిల్లా కేంద్రములో నూతన కూటమి ప్రభుత్వ ఆదేశాలతో నియమించబడ్డ అహుడా చైర్మన్ శ్రీ టిసి. వరుణ్ ను బుధవారం రోజున తెదేపా నాయకులు కమ్మూరు నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో జనసేన రాప్తాడు ఇంచార్జ్ సాకె పవన్ కుమార్, జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, సాకె నాగరాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించండి



మడకశిర, నవంబర్ 27 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలం పై గుండమాల సుగాలి తాండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుస్మిత అనే అమ్మాయి నాలుగవ తరగతి చదువుతున్నది. ఈ అమ్మాయికి గత కొన్ని నెలలుగా అనారోగ్యం తోడు కాగా కిడ్నీ, గుండె, కాలేయము పూర్తిగా దెబ్బతిన్నది. ఈ అమ్మాయి తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ తమ కుమార్తెను పోషిస్తున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయురాలు గా ఉండే కరణం హారిక విద్యార్థి యొక్క ప్రాణాలను కాపాడేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. అన్నిచోట్ల వైద్య చికిత్సలు అందించిన ఫలితం లేదు. చివరకు అమ్మాయి వైద్యం కోసం దాదాపుగా = .2,00,000 పైగా ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఓ పేదరాలి కూతురుగా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కాపాడేందుకు తమ వంతుగా సహాయాన్ని అందించాలని తల్లిదండ్రులు, ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు కోరుతున్నారు. మీరు చేసే సహాయం ఒక ప్రాణాన్ని కాపాడ కలదు. సహాయం చేయువారు..ఫోన్ పే నెంబర్, గూగుల్ పే నెంబర్ 9492236858 కు గాని, పాఠశాల టీచర్ హారిక %ాదీ×% అకౌంట్ నెంబర్.. 32838018634 కు గాని విరాళాన్ని పంపించాలని కోరుతున్నారు. ఓ నిండు ప్రాణాన్ని కాపాడాలని దాతలకు మనవి చేసుకుంటున్నాము.

## ఇంజనీరింగ్, పంచాయతీ సెక్రటరీ లు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన హౌసింగ్ పీడీ



కూడేరు, నవంబర్ 27 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం రోజున హౌసింగ్ పిడి శైలజ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో హౌసింగ్ పై సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఇల్లు నిర్మాణ లబ్ధిదారులు సొంత స్థలం లో పెండింగ్ ఉన్న ఇల్లు లబ్ధిదారులు అందరూ వారి వారి గృహములు నిర్మించుటకు తగిన సూచనలు జారీ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీలు లో ఉపాధి హామీ కూలీలను కూడా పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శైలజ, ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఏపీవో తులసి ప్రసాద్, హౌసింగ్ ఏఈ హనుమప్ప ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించండి..సీఐ కౌలుట్లయ్య



శింగనమల, నవంబర్ 27 (అనంత ప్రభ)
రోడ్డు భద్రతా నిబంధలలో భాగంగా... వాహన చోదకుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ... ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలి. ఓవర్లోడ్ తో వెళ్లరాదు. మద్యం సేవించి వాహనం నడుపరాదు. ఒన్ వేలలో వెళ్లరాదు. నో పార్కింగ్ ప్రదేశములలో పార్కింగ్ చేయరాదు. వాహనాలలో అధిక శబ్దంతో కూడిన టేపు రికార్డ్ , తదితరాలు ఉపయోగించరాదు. అధిక వేగంతో వెళ్లరాదు. నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయరాదు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరుకు మించి ప్రయాణించరాదు. ముఖ్యంగా... ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లరాదు. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదు. మలుపులు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వవలెనని ఆయన తెలియజేశారు.

AP 4PG 28 11 2024 THURSDAY qxp_Layout 1 27-11-2024 10:10 PM Page 3









## బరువు తగ్గాలనుకునే వారికి మునగాకు పొడి దివ్యౌషధం



మునగలో విటమిన్లతో పాటు లవణాలు, యాంటీ యాక్సిడెంట్లు సమృద్ధిగా వుంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ మంచి ఔషధం. మునగాకుల్లో వుండే 46 రకాల సహజ యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధిత వ్యాధుల్ని, అల్జీమర్స్, అల్సర్లను అదుపు చేస్తాయి. కీళ్ళనొప్పులను తగ్గించడంలోను మునగ ముందుంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

మునగ గాయాలను త్వరగా మానేలా చేస్తుంది. పోషకాహారం తగినంత అందని బాలింతలకు గర్భిణీలకు మునగాకు పొడి దివ్యౌషధంలా పనిచేస్తుంది. మునగాకులో ఇనుము అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగాకును రోజూ ఆహారంలో చేర్చుకోవాలి.

ఎండిన మునగ గింజల పొడి.. నీటిలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు. సుగంధ ద్రవ్యాలు, నూనెల తయారీలోను ఉపయోగిస్తారు.

## నిమ్మ ఆకుల్లో ఔషధ గుణాలు..



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.

మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.

మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## కాలేయానికి అద్భుత ఔషధం గుమ్మడికాయ



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.

మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.

మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## గులాబీ ఔషధ గుణాలు, ఇవి తెలుసా?



పువ్వుల్లో అందమైన పువ్వు గులాబీ అని వేరే చెప్పక్కర్లేదు. ఈ గులాబీ అందానికే కాదు ఔషధంగా కూడా మేలు చేస్తుంది. గులాబీలో ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి.

చర్మం ఎరుపుదనాన్ని, కమిలినట్లుండే చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. అంటువ్యాధులను నివారించడానికి, చికిత్స చేయడానికి సహాయపడుతుంది. ఇది యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. కోతలు, మచ్చలు, కాలిన గాయాలను నయం చేస్తుంది. మానసిక స్థితిని దృఢపరుస్తుంది. తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇవే కాకుండా% బాదంపాలతో గులాబీ రేకులు కలిపి తీసుకుంటుంటే రక్తపోటు తగ్గిపోతుంది. గులాబీ రేకుల్ని కొబ్బరి నూనెతో కలిపి వేడిచేసి చల్లారిన తర్వాత తిలకంగా పెట్టు కుంటే మెదడు చల్లబడటమే కాక జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గులాబీలని హృద్రోగులు ఉన్న ప్రదేశంలో ఉంచితే వాటి నుంచి వచ్చే పరిమళం రోగాన్ని ఉపశమింప చేస్తుంది. గులాబీ పువ్వుల నుండి ఆవిరి ద్వారా తీయబడిన నూనె, గులాబీ అత్తరుని పరిమళ ద్రవ్యాలలో కొన్ని శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ నూనె నుండి తయారయ్యే రోజ్ వాటర్‌ను వాడటం మనకు తెలిసిన విషయమే. గులాబీ పండ్ల నుండి తయారయ్యే గులాబీ పండు గింజ నూనెను, చర్మ మరియు సౌందర్య సంబంధ ఉత్పత్తులలో వాడుతారు.

## కాఫీ మిమ్మల్ని కాపాడుతుంది - రోజుకు ఇన్ని కప్పులు తాగితే ఆ రోగాలన్నీ పరార్



కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల చాలా నష్టాలున్నాయని ఇప్పటివరకు ప్రాచూర్యంలో ఉన్న మాట. కాఫీ, టీలు చెడు అలవాట్లుగా కూడా పరిగణిస్తారు. "కనీసం కాఫీ అలవాటు కూడా లేదు" అని ఎటువంటి చెడు అలవాట్లు లేకపోవడానికి గుర్తుగా చెబుతుంటారు. అయితే ఈ వాదలన్నింటికి తెర దించే రోజు త్వరలో రాబోతోందని కొత్త అధ్యయనాలు చెబుతున్నాయి. అసలు కాఫీ ఎలా, ఎంత మోతాదులో తాగాలో తెలుసుకుందాం.

◉ రోజుకు మూడు కప్పుల కాఫీ వల్ల అనారోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని స్వీడన్ నిపుణులు తెలుపుతున్నారు.

◉ రక్తంలో ఎక్కువ స్థాయిలో కెఫిన్ ఉన్నపుడు స్థూల కాయం, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాలు తగ్గుతాయట.

క్యాలరీలు లేని కెఫిన్ కలిగిన పానీయాలు బరువు తగ్గించడంలో మంచి ఫలితాలను ఇస్తాయట. కానీ ఈ విషయం గురించి మరింత విపులంగా పరిశోధన సాగాలని స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ సుసన్నా లార్సన్ అభిప్రాయపడ్డారు. వారి పరిశోధనల్లో కెఫిన్ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని తేలిందని లారెన్స్ వివరించారు.

ఇండిపెండెంట్ గా కొంత మంది నిపుణుల చేసిన అధ్యయనాల్లో ఈ ఫలితాలకు బలాన్నిచ్చే ఆధారాలు లభించాయట. కెఫిన్ శరీరంలో జీవక్రియలను 3 నుంచి 11 శాతం వరకు పెంచుతుందని ఈ అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్, స్థూల కాయ సమస్యలు చాలా పెద్ద హెల్త్ బర్డెన్ గా పరిణమించాయి. స్థూలకాయం దయాబెటిస్ కి మూల కారణం కావచ్చు కూడా.

కాఫీ శరీరంలో కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు తగ్గడం వల్ల డయాబెటిస్ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల నిజంగానే స్లిమ్ గా ఉండగలరా అనే విషయాన్ని భవిష్యత్తులో జరిగే పరిశోధనలు కచ్చితంగా నిర్ధారిస్తాయని ఈ అధ్యయనంలో పనిచేసిన ఇంపీరియల్ కాలేజ్ లండన్‌లోని క్లినికల్ సైంటిస్ట్ డాక్టర్ డిపెండర్ గిల్ వివరించారు.

బరువు తగ్గొచ్చనే ఆశతో కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కెఫిన్ తో వచ్చే దుష్ప్రభావాల బారిన పడే ప్రమాదం ఎప్పటికి పొంచి ఉంటుందని కూడా డాక్టర్ గిల్ అంటున్నారు. "కాఫీ వినియోగం పెరిగితే కొంత మందిలో నిద్ర సమస్యలు రావచ్చు. కొంత మందిలో పాల్పిటేషన్లు కలిగించవచ్చు, ఈ అధ్యయనాన్ని అనుసరించి కాఫీ వినియోగం పెంచడం అంత మంచిది కాదు" అని డాక్టర్ గిల్ సలహా ఇస్తున్నారు. ఇక ముందు ఈ విషయం మీద జరిగే పరిశోధనలకు వారి అధ్యయనం మార్గదర్శనంగా ఉంటాయని అంటారు.

## టమాటో సూప్ ఆరోగ్యానికి ఎంతో మంచిది

కావాల్సిన పదార్థాలు
టమోటా – పావు కిలో
బిర్యానీ ఆకు – ఒకటి
అల్లం తరుగు – అరస్పూను
పచ్చిమిర్చి – ఒకటి
ఉప్పు – రుచికి సరిపడా
గరం మసాలా – అర స్పూను
వెల్లుల్లి తరుగు – అర స్పూను
జీలకర్ర – అర స్పూను
నూనె – ఒక స్పూను
కొత్తి మీర తరుగు – ఒక స్పూను

టమాటోలలో పోషకాలు అధికం వీటిని తినడం వల్ల శరీరానికి అన్ని విధాలా మంచిది. టమాటో సూప్‌ను అప్పుడప్పుడు చేసుకుని తింటే ఎంతో మంచిది. వైరల్ ఫీవర్లు వస–్తున్న కాలంలో టమాటో సూప్ తాగడం చాలా ముఖ్యం. జలుబు, దగ్గు కూడా ఈ సూప్ వల్ల తగ్గుతుంది. ఇది కేవలం పెద్దలకే కాదు, పిల్లలకు కూడా ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. చేయడం కూడా చాలా సులువు. పెద్దగా కష్టపడక్కర్లేదు. ఒకసారి ప్రయత్నించి చూడండి.




తయారీ ఇలా
1. టమోటోలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి.
2. స్టవ్ పై కళాయి పెట్టి టమోటో ముక్కలు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి, ఉప్పు వేసి మగ్గించాలి.
3. కళాయితే మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.
4. తరువాత మూత తీసి గరం మసాలా కూడా వేయాలి.
5. ఈ మిశ్రమాన్ని మీడియం మంట మీద 20 నిమిషాల పాటూ ఉడికించాలి.
6. మరొక కళాయిలో అరస్పూను వేసి జీలకర్ర, బిర్యానీ ఆకు వేసి వేయించాలి.
7. ఆ మిశ్రమాన్ని టమాటో గుజ్జులో వేయాలి. పైన కొత్తిమీర తరుగును చల్లాలి.

ఆరోగ్యానికి....
టమోటోలలో మన శరీరానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ టమోటో సూప్ బ్రేక్ ఫాస్ట్ సమయంలో తిన్నా మంచిదే. ఈ సూప్‌ను తరచూ తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న టాక్సిన్లను తొలగిస్తుంది. క్యాన్సర్ తో పోరాడే శక్తి శరీరానికి ఇస్తుంది. టోమాటోలు, మసాలా దినుసులతో రూపొందించే ఈ సూప్ గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. మధుమేహం ఉన్న వారికి ఈ సూప్ మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు, మెదడు వ్యాధులు ఉన్న వారు టమోటో సూప్ తరచూ తాగితే ఎంతో మేలు. మహిళలు కచ్చితంగా ఈ సూప్ తాగాలి. ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. టొమాటోలో ఉండే లైకోపీన్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లైకోపీన్ వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.

## తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?

వేసవి దాహార్తిని తీర్చుకోవడానికి సహజ సిద్ధంగా ప్రకృతి ప్రసాదించిన వరం తాటి ముంజలు. వీటినే ఐస్ యాపిల్స్ అంటుంటారు. వేసవి కాలంలో మాత్రమే ఇవి లభిస్తాయి. విటమిన్లు, కేలరీలు అధికంగా ఉండే వీటిని తీసుకోవడంవల్ల శరీరానికి చలువ చేస్తాయి. వీటిని వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కల్తీ లేకుండా మనకు లభించేవి ఇవొక్కటేనని, కాబట్టి వీటిని తప్పకుండా తినాలని చెబుతున్నారు. ఏ, బీ, సీ విటమిన్లతోపాటు పొటాషియం, ఐరన్, జింక్, ఫాస్సరస్ వంటి పోషకాలు శరీరానికి అందుతాయి.

ముఖంపై మొటిమల నుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజలను తినాలి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఎముకలను ధృఢంగా చేస్తాయి. కొవ్వును కరిగిస్తాయి. శరీర బరువును తగ్గించడంలో తోడ్పడతాయి. రోగ నిరోధకశక్తిని పెంచడమే కాకుండా శరీరానికి చల్లదనాన్నిస్తాయి. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రతలు తగ్గి జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాలేయ సంబంధిత సమస్యలు





తగ్గుతాయి. శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగించడంలో దోహదపడటంతోపాటు కేన్సర్ కణాల నిరోధానికి బాగా ఉపయోగపడతాయి.

వేసవిలో ఎండలవల్ల సహజంగా వచ్చే విరేచనాలు, అలసట, నీరసం, వాంతులు తాటి ముంజలు తినడం వల్ల తగ్గుతాయి. ట్యూమర్, బ్రెస్ట్ కేన్సర్ కణాలను అభివృద్ధి చేసే పెట్రో కెమికల్స్, ఆంథోసైనిన్ లాంటి వాటిని ముంజలు నిర్మూలిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రిన్లను సమతూకం చేస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో తోడ్పడతాయి.

AP 4PG 28 11 2024 THURSDAY qxp_Layout 1 27-11-2024 10:10 PM Page 4



# బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్‌లో ఇస్మార్ట్ పోరి సెగలు.. అక్కడ ముడి విప్పిందో అంతే!



తెలుగు సినీ పరిశ్రమలో కన్నడ భామల హవా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అనుష్క శెట్టి, రష్మిక మందన్న, అషికా రంగనాథ్, శ్రీలీల, ప్రియాంక మోహన్ తదితరులు టాలీవుడ్‌ను ఏలుతున్నారు. ఈ కోవలోకే వస్తారు నభా నటేష్. చూడచక్కని అందం, మెస్మరైజింగ్ లుక్‌తో తెలుగు ప్రక్షకులకు బాగా దగ్గరయ్యారు నభా. అయితే ఏమైందో ఏమో కానీ ఈ ముద్దుగుమ్మ తెలుగు సినిమాలలో కనిపించడం లేదు

11 డిసెంబర్ 1995న కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక పట్టణం శృంగేరీలో జన్మించారు నభా నటేష్. ఉడిపిలోని ఎన్ఎంఏఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ పూర్తి చేశారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత మోడలింగ్ వైపు వచ్చిన నభా.. భరత నాట్యం, వెస్ట్రన్ డ్యాన్స్‌లలో ప్రావీణ్యం సంపాదించారు. ప్రకాష్ బెలావడి అనే జాతీయ అవార్డ్ అందుకున్న దర్శకుడు ఈమె కెరీర్‌ను మలుపు తిప్పి సినీ జీవితం వైపు బలమైన అడుగులు వేయించారు.

19 ఏళ్ల వయసులో కన్నడ అగ్ర కథానాయకుడు శివ రాజ్ కుమార్ హీరోగా వచ్చిన వజ్రకాయలో హీరోయిన్‌గా నటించే అవకాశాన్ని అందుకున్నారు నభా నటేష్. ఈ సినిమా ఏకంగా 100 రోజులు ప్రదర్శింపబడటంతో పాటు వసూళ్ల వర్షం కురవడంతో తొలి చిత్రంతోనే నభా నటేష్ లక్కీ హ్యాండ్ అనిపించుకున్నారు. తర్వాత సాహెబాలో నటించిన నభా నటేష్ .. 2018లో సుధీర్ బాబు హీరోగా వచ్చిన నన్ను దోచుకుందువటే మూవీ ద్వారా తెలుగు వారిని పలకరించారు. -

తన క్యూట్ లుక్స్, నటనతో టాలీవుడ్ డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కళ్లలో పడిన నభా నటేష్ .. ఆయన దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్‌లో ఛాన్స్ అందుకున్నారు. ఇందులో నటన, డ్యాన్స్, డైలాగ్‌లలో ఇరగదీసిన నభా నటేష్ ఇస్మార్ట్ పోరి అనిపించుకున్నారు. రాబోయే రోజుల్లో ఈ ముద్దుగుమ్మ దున్నేస్తారని అంతా అనుకున్నారు. ఆ తర్వాత నభా నటేష్ చేసిన డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో, డార్లింగ్ వంటి చిత్రాలు ఫ్లాప్ అయ్యాయి.

ఫ్లాప్స్ వచ్చినా హీరోయిన్లు ఎక్కడో ఒక చోట కనిపిస్తారు. కానీ దాదాపు ఏడాది పాటు నభా నటేష్ కనిపించకపోవడంతో ఆమెకు ఏమైందా అని అభిమానులు షాక్ అయ్యారు. తనకు యాక్సిడెంట్ జరిగిందని.. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో కొన్ని సర్జరీలు కూడా చేయాల్సి వచ్చిందని స్వయంగా నభా నటేష్ సోషల్ మీడియా ద్వారా చెప్పడంతో అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదం కారణంగా శారీరకంగా, మానసికంగా ఎంతో బాధను అనుభవించానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభూలో హీరోయిన్‌గా నటిస్తున్న నభా నటేష్ ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఆమె తరచుగా తన వ్యక్తిగత వివరాలు, సినిమాల డిటెయిల్స్‌ను అప్‌డేట్ చేస్తుంటారు. తాజాగా బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్ డ్రెస్‌లో డీప్ నెక్ అందాలను చూపిస్తూ ఆమె చేసిన ఫోటో షూట్ కుర్రాళ్లకు సెగలు రేపుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంకేందుకు ఆలస్యం మీరూ ఓ లుక్కేయండి.




# అక్కినేని కోడలా మజాకా.. నేషనల్ లో కాదు.. ఇంటర్నేషనల్ లెవెల్ లో..!



శోభితా ధూళిపాళ్ల.. ఈ అమ్మడు పేరు తెలియని సిని ప్రియులుండరు. ఒకప్పుడు నటిగా, తెలుగు అమ్మాయిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. ఇటీవల అక్కినేని నాగ చైతన్యతో ఎంగేజ్ మెంట్ చేసుకుని అక్కినేని కోడలిగా పరిచయమయ్యింది. ఈ ఎంగేజ్ మెంట్ తరువాత శోభితా మోస్ట్ పాపులర్ సెలబ్రిటీగా గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ అమ్మడుపై మరింత ఫోకస్ పెరిగింది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఓ ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ అయింది. స్టేట్ లెవల్, నేషనల్ లెవల్ ఫిల్మీ అవార్స్ కో కాదు. ఇంటర్నేషనల్ అవార్డుకు నామినేట్ అయింది. ఇంతకీ అక్కినేని కోడలు ఏ అవార్డుకు నామినేట్ అయ్యిందంటే?

బాలీవుడ్ మూవీతో ఫేమస్ అయినా శోభిత వాస్తవానికి తెలుగు అమ్మాయే. కాలేజ్ డేస్ లోనే మోడలింగ్ లోకి అడుగుపెట్టింది శోభిత. ఇండియాలో ప్రముఖ మోడల్స్ శోభిత పేరు తెచ్చుకుంది. శోభిత బ్యూటీ కంటెస్ట్ ల్లో పాల్గొని పలు టైటిట్ లను సొంతం చేసుకుంది. ఆ తరువాత నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది శోభిత. తొలిసారి విక్కీ విశాల్ హీరోగా అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రూపొందిన 'రామన్ రాఘవ్ 2.0' మూవీలో నటించింది. ఆ తర్వాత 'చెఫ్','కళాకంది'అనే హిందీ చిత్రాల్లో తన నటనతో మెప్పించింది. తరువాత అడివి శేష్ హీరోగా నటించిన 'గూఢచారి'తో టాలీవుడ్ అడుగుపెట్టింది శోభితా. మేడ్ ఇన్ హెవెన్, ది నైట్ మేనేజర్, మేజర్ మూవీస్ తో తెగ పాపులారిటీ సంపాదించుకుంది.

ఇదెలా ఉంటే.. శోభిత దూళిపాళ్ల.. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ఎమ్మీ అవార్డుల నామినేషన్స్ లో నిలిచింది. ఈ ఏడాది ఎమ్మీ అవార్డులను ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అందజేస్తుంది. 52వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల ఈవెంట్ యూఎస్‌లోని న్యూయార్క్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్ కు ఇండియన్ కమెడియన్, నటుడు వీర్ దాస్ తొలిసారి వ్యాఖ్యతగా వ్యవహరించనున్నారు. 14 విభాగాల్లో అందజేసే ఈ అవార్డు కోసం ఈ ఏడాది 21 దేశాల నుంచి 56 మంది నామినేషన్స్‌లో ఉన్నారు.

అనిల్ కపూర్, ఆదిత్య రాయ్ కపూర్, శోభితా ధూళిపాళ్ల నటించిన వెబ్ సిరీస్ 'ది నైట్ మేనేజర్' .. ఎమ్మీ అవార్డ్స్ 2024 లో బెస్ట్ డ్రామా సిరీస్ విభాగంలోనామినేట్ అయ్యింది. ఈ సిరీస్ లెస్ గౌట్టెస్ డి డైయు (డ్రాప్స్ ఆఫ్ గాడ్) (ఫ్రాన్స్), ది న్యూస్ రీడర్ - సీజన్ 2 (ఆస్ట్రేలియా), ఐయోసి ఎల్ ఎస్పియా అర్రెపెంటిడో - సీజన్ 2 (అర్జెంటీనా)లు ఈ అవార్డు కోసం పోటీపడుతున్నాయి. మరోవైపు.. 14 కేటగిరిలలో భారత్ నుంచి ఎన్నికైన.. మొదటి సిరీస్ గా రికార్డ్ సృష్టించింది. దీంతో చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ డ్రామా సిరీస్ కు అవార్డు దక్కుతుందో లేదో చూడాలి.

# 'కిస్సిక్' రెమ్యునరేషన్ .. అన్ని కాంట్రవర్సీలకు ఇచ్చిపడేసిన శ్రీలీల



భారతీయ చిత్ర పరిశ్రమలో స్పెషల్ సాంగ్స్ కి ఒక సెపరేట్ లీగ్ ఉంటుంది అని చెప్పాలి. పలు సినిమాలకి హైప్ ని ఇచ్చేది కూడా దాదాపు పాటలే అని చెప్పడంలో కూడా ఎలాంటి సందేహం లేదు. ఇపుడు వస్తున్న పలు భారీ చిత్రాల్లో దాదాపు ఐటెం సాంగ్ లేకుండా ఆ మూవీ పూర్తి కావడం లేదు. అలా ఇపుడు మొత్తం పాన్ ఇండియా ఆడియెన్స్ ఓ రేంజ్ లో ఎదురు చూస్తున్న సినిమా ఏదన్నా ఉంది అంటే అది ఖచ్చితంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సెన్సేషనల్ సీక్వెల్ చిత్రం పుష్ప 2 అని చెప్పొచ్చు.

దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమా కోసం టాలీవుడ్‌తో పాటు యావత్ భారతదేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. అల్లు అర్జున్, సుకుమార్, దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ అంటే అదిరిపోయే సాంగ్స్‌కి పెట్టింది పేరు. ఇక సుకుమార్ అంటే ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్ . ఓ రకంగా అల్లు అర్జున్ ని పాన్ ఇండియా ఆడియెన్స్ కి రీచ్ అయ్యేలా చేసింది ఈ పాటలే అని చెప్పాలి. ఇలా పుష్ప 1 లో ఊ అంటావా సాంగ్ పాన్ ఇండియా సినిమాని షేక్ చేస్తే ఇపుడు పార్ట్ 2 కి కిస్సిక్ అనే సాంగ్ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.

ఈ సాంగ్ లో టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల మెరిసింది. కిస్సిక్ సాంగ్ కోసం శ్రీలీల కంటే ముందు చాలా మంది హిందీ హీరోయిన్స్ పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఫైనల్ గా మేకర్స్ మాత్రం శ్రీలీల దగ్గర ఆగారు. బాలీవుడ్ బ్యూటీలను కూడా పక్కనపెట్టి శ్రీలీలనే ఈ ఆఫర్ వరించడం వెనుక రీజన్ ఏంటని సినీ వర్గాలు చర్చించుకున్నాయి. ఇందులో తేలింది ఏంటంటే ఆమె చాలా తక్కువ రెమ్యునరేషన్ తీసుకోవడమేనట. బాలీవుడ్ స్టార్ హీరోయిన్లు జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్ లు 3 కోట్లు, 4 కోట్లు అడిగితే శ్రీలీలా మాత్రం కేవలం 1 కోటికే ఐటెం సాంగ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

పైగా శ్రీలీల ఇన్నేళ్ల కెరీర్ లో మొదటిసారి ఐటెం సాంగ్ ని కూడా ఒప్పుకోవడం అది కూడా అల్లు అర్జున్ వంటి స్టార్ హీరో పక్కన కావడంతో సినిమాకు బూస్ట్ వచ్చింది. ఇపుడు ఈ రెండు అంశాలపై కూడా శ్రీలీల క్లారిటీ ఇచ్చింది. శ్రీలీల ఈ సాంగ్ కోసం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదట. ప్రస్తుతానికి జీరో రెమ్యునరేషన్ తోనే సాంగ్ ని చేసింది అని తేలిపోయింది. ఇక దీనితో పాటుగా అసలు ఐటెం సాంగ్ ఎందుకు ఓకే చేసిందో కూడా రివీల్ చేసింది.

తనకి చాలా ఐటెం సాంగ్స్ చేయమని ఆఫర్స్ వచ్చాయని.. కానీ అవన్నీ రిజెక్ట్ చేసి పుష్పకి మాత్రమే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పింది. ఇదెందుకు అంటే పుష్ప 2 సాంగ్ మాత్రం తనకి మామూలు సాంగ్ లా అనిపించలేదట. అందుకే ఈ సాంగ్‌కి వెంటనే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పుకొచ్చింది. ఈ లెక్కన కిస్సిక్ సాంగ్ మాత్రం శ్రీలీలని గట్టిగానే ఎగ్జైట్ చేసింది అని చెప్పాలి. కానీ తనకి మాత్రం సమంతకి వచ్చిన రేంజ్ మార్కులు ఇంకా పడలేదు. మరి చూడాలి ఫుల్ సాంగ్ వచ్చాక ఎలా ఉంటుంది అని అనేది.

# దేవకీ నందన వాసుదేవ రివ్యూ అండ్ రేటింగ్

ఈ కథ పురాణాల నుంచి కొన్ని పాత్రలను, థీమ్ ని ఆధారంగా చేసుకొని సెటప్ చేయబడింది. కంసరాజు(దేవదత్త నాగ్) మహా క్రూరుడు తనకి ఎవరు ఎదురెళ్ళినా, వెళ్లాలనే ఆలోచన వచ్చినా కూడా వారికి చివరికి మిగిలేది మరణమే. అలాంటి వాడికి ఓ రోజు కాశీలో మరణగండం అది కూడా అతని సొంత చెల్లెలు మూడో సంతానం వల్ల కలిగే బిడ్డ మూలాన జరుగుతుంది అని చెబుతాడు. అంతే దీనితో కోపంతో ముందు తన చెల్లెలి భర్తని క్రూరంగా చంపేస్తాడు.

దీనితో తన చెల్లెలి భర్తకి తమ్ముడు.. కంసరాజుపై పెట్టిన పోలీసు కేసుతో 21 ఏళ్ళు తాను జైల్లో ఉండాల్సి వస్తుంది. ఈ 21 ఏళ్ల గ్యాప్ లో తనని చంపే మూడో సంతానం పుడుతుందా? అది ఏ రూపంలో ఉంటుంది. ఈ సమయంలో సత్య (మానస వారణాసి) ఎవరు? తనతో కృష్ణ(అశోక్ గల్లా) ప్రేమలో ఎలా పడతాడు? జైల్లో నుంచి బయటకి వచ్చిన కంసరాజుకి కృష్ణ దగ్గరవుతాడు. కంసరాజుకి కృష్ణకి ఏమన్నా సంబంధం ఉంటుందా? కంసరాజు చెల్లెలు దాచిన రహస్యం ఏంటి? చివరికి కంసరాజు మరణిస్తాడా లేదా? అనేవి సినిమాలో అసలు కథ.

ఇటీవల టాలీవుడ్ సహా సౌత్ నుంచి వస్తున్న మైథలాజి టచ్ ఉన్న చిత్రాలకి ఎలాంటి ఆదరణ దక్కుతుందో చూస్తున్నాం. ఈ దేవకీ నందన వాసుదేవ కూడా ఇదే కోణంలో అది కూడా సెన్సేషనల్ హిట్ హను మాన్ ని అందించిన దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథతో వచ్చింది. అయితే ఇది మాత్రం ఆ మిగతా సినిమాల తరహాలో ఆకట్టుకోవడంలో విఫలం అయ్యిందని చెప్పడంలో సందేహం లేదు.

ట్రైలర్ లో చూపినట్టుగా ఓ ఇంట్రెస్టింగ్ స్టార్ సినిమాలో కూడా మొదలవుతుంది. దీనితో ఆడియెన్స్ లోనూ చూడాలన్న ఆసక్తి కూడా పెరుగుతుంది. కానీ మెల్లగా సినిమాలో ప్రొసీడింగ్స్ చూస్తూ ఉంటే మాత్రం నీరసం రాక మానదు. సినిమాలో నడుస్తున్న కథనం కారణంగా కొన్ని సీన్స్ ఓవర్ డ్రమాటిక్ గా చాలా అవుట్ డేటెడ్ గా కనిపిస్తాయి. వీటితో సినిమా చూస్తున్నంతసేపు పరమ బోరింగ్ ఫ్లిక్ చూస్తున్న అనుభూతి కలుగక మానదు. అయితే ఈ తరహా సినిమాలో మరీ అన్నీ బోరింగ్ ఎలిమెంట్సేనా అంటే కొన్ని ట్విస్ట్ లు మాత్రం బాగున్నాయి. ముఖ్యంగా ఇంటర్వెల్ బ్లాక్ అండ్ క్లైమాక్స్ బ్లాక్ బాగా అనిపిస్తాయి.

సినిమాలో నటీనటుల ఎంపిక, కొందరి ఓవర్ యాక్షన్ లు అయితే అసలేం సినిమా తీశారు అనిపిస్తుంది. యువ హీరోలు మాస్ ఇమేజ్ కోసం తమకి మించిన రోల్స్ చేసినట్టుగా కూడా అశోక్ గల్లా పాత్ర చూస్తే అనిపిస్తుంది. సినిమాలో ఓవర్ డైలాగులు అనవసరం అనిపిస్తాయి. లైన్ లో మాత్రమే పస ఉంది కానీ కథనం నడిపిన తీరు మాత్రం దారుణంగా అనిపిస్తుంది. దర్శకుడు ఈ విషయంలో మరిన్ని జాగ్రత్తలు వహించాల్సింది. ఇంకా సినిమాలో లవ్ ట్రాక్ అలాగే ఎమోషన్స్ కూడా అసలు వర్కౌట్ కావు. ఒక మూస ధోరణిలో పాత చింతకాయ పచ్చడి సినిమా చూస్తున్న భావన ఈ సినిమా చూస్తున్నంతసేపు ఆడియెన్స్ మైండ్ లో రన్ అవుతుంది.

నటీనటుల విషయానికి వస్తే.. 'హీరో' అనే సినిమాలో డీసెంట్ ఎంట్రీ ఇచ్చిన అశోక్ గల్లా అందులో మంచి స్క్రీన్ ప్రెజెన్స్ తో కనిపించాడు. ఈ సినిమాలో పూర్తిగా మాస్ హీరో అయ్యిపోవాలి అని చేసే ప్రయత్నం మాత్రం సరిగ్గా సాగలేదు. తన లుక్స్ వరకు బాగున్నాయి. కానీ తనపై ఫైట్ సీన్స్ లాంటివి చాలా ఓవర్ గా అనిపిస్తాయి. ఓ పెద్ద బల్క్ బాడీ ఉన్న హీరోలు చేయాల్సిన ఫైట్స్ ని తనతో చేయించినట్టు అనిపిస్తుంది.

హీరోయిన్ మానస వారణాసి తన రోల్ లో హోమ్లీ లుక్స్ లో కనిపిస్తుంది. తన నటన పర్వాలేదు కానీ ఇంకా ఇంప్రూవ్ కావాల్సి ఉంది. ఇక వీరితో పాటుగా ఆదిపురుష్ సినిమాలో హనుమంతుని రోల్ చేసిన బాలీవుడ్ నటుడు




దేవదత్త నాగే మాత్రం విలన్ గా అదరగొడతారు. ఆదిపురుష్ లో ఎంతో సౌమ్యంగా, గంభీరంగా కనిపించిన తాను ఈ సినిమాలో విలన్ గా అత్యంత క్రూరంగా విలనిజాన్ని ఉట్టి పడేలా చూపించారు. తనకి ఈ తరహా విలన్ రోల్స్ పడితే ఇంకా బాగుంటుంది ఏమో. ఇక వీరు మినహా ఝాన్సీ, దేవయాని తమ పాత్రల్లో బాగానే చేశారు. గెటప్ శ్రీను, శత్రులు నవ్విస్తారు.

సాంకేతిక వర్గానికి వస్తే .. మైథలాజికల్ టచ్ ఉన్న సినిమాలకి ఎలానో ఖర్చు ఉంటుంది. కాగా ఈ చిత్రానికి కూడా మేకర్స్ పెట్టిన ఖర్చు విజువల్స్ లో కనిపిస్తుంది. అయితే కొన్ని సీన్స్ లో వి ఎఫ్ ఎక్స్ ఇంకా నాచురల్ గా ఉండాల్సింది. అలాగే సినిమాటోగ్రఫీలో ఒక మాస్ చిత్రానికి కావాల్సిన విజువల్స్ ని అందించారు. భీమ్స్ సంగీతం పర్వాలేదు ఇంకొంచెం బెటర్ గా ఉండాల్సింది. ఎడిటింగ్ వర్క్ లో చెప్పడానికి ఏమి లేదు. చాలా వరకు పనికిరాని బోరింగ్ సన్నివేశాలే ఉన్నాయి . సో తాను ఎన్ని కటింగులు వేసినా ఈ సినిమాని కాపాడడం కొంచెం కష్టమే. సోమినేని రామకృష్ణ నిర్మాణం వహించారు. తన ఖర్చు సినిమాలో కనిపిస్తుంది కానీ ఆ ఖర్చుకి సరైన ఫలితాన్ని అందుకోవడంలో మిస్ ఫైర్ అయ్యింది.

ఇక ఫైనల్ గా చెప్పొచ్చేది ఏంటంటే.. రెండో సినిమాకే మాస్ ఇమేజ్ తెచ్చుకోవాలని చాలా మందికి ఉండొచ్చు. కానీ ఆ మాస్ ని వెతుక్కుంటూ వెళ్లే ప్రయాణంలో అశోక్ గల్లా నటుడుగా పర్వాలేదు కానీ ఇంకా కష్టపడాల్సి ఉంది. సినిమా థీమ్ ఒకే అనిపిస్తుంది. అలాగే కొన్ని ట్విస్ట్ లు ఇంటర్వెల్ బ్లాక్, క్లైమాక్స్ మైథలాజి టచ్ కొంచెం బాగా అనిపిస్తాయి. కానీ సినిమా తెరకెక్కించే విధానంలో అస్సలు పస లేదు. చాలా బోరింగ్ ట్రీట్మెంట్ తో ఒక అవుట్ డేటెడ్ సినిమా చూస్తున్న ఫీలింగ్ ని ఈ "దేవకీ నందన వాసుదేవ" మిగులుస్తుంది. సో ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులకి అంత రుచించదు.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com